# వ్యాస కౌముది



## సాహిత్య నమూనాలు

వెల్చేరు చంద్రశేఖర్

*ఒకానొక కాలంలో 1970-80 లో నాటకాలు ఉండేవి, చూసేవాడిని, మరో మహంజాదారో, చింతామణి, పాండవుద్యోగవిజయాలు, కళ్ళు, మహానటుడు వగైరా. ఆ సందడిలోనే రవణమూర్తి, సోమయాజులు వేసిన కన్యాశుల్కము నాటకం చూసా.,నాటకం గురించి చదవడం వల్ల, చాలామంది నోట దాని గురించి వినడం వల్ల ఆకర్షణీయంగా వుండి, పుస్తకం కొన్నా సినిమాచూసా నాకు సినిమా బాగా నచ్చింది. సరే కన్యాశుల్కంలో కన్యాశుల్కం, బ్రాహ్మణ నేపధ్యం, ఇంగ్లీషు భాషాజ్ఞానమ్.., కోలోనియల్ (వలసవాదుల న్యాయవ్యవస్థ, వ్యవస్థే కాదు న్యాయం కూడా) జస్టిస్. ఈ మూడు పుట్టించిన హాస్యం పండించిన నవ్వులు. వాటిమీద భాషా పరంగా ధ్వని పరంగా వెలువరించిన వెటకారాలు ఈ నాటికి ప్రసిద్ధమే* గిలిగింతలు పెట్టాయికూడా!

ఈసురోమని మనుష్యులుంటే
దేశమే గతి బాగుపడునోయ్
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరకులు నింపవోయ్

## గురజాడ – అంటించిన సెగ–పొగ

**తిరుపతి  వెంకటకవుల పద్యం ప్రకారం.**

''సంగరశక్తి లేదు, వ్యవసాయము సేయుటసున్న, సంతలో
నంగడి వేసి యమ్ముటది యంతకు మున్నె హుళక్కి, ముష్టికిన్
బొంగు బుజాన వైచుకొని పోయెద మెక్కడికేని, ముష్టి చెం
బుంగొని పెట్టు మొక్కటి యమోఘు మిదే కద! దంతి రాణ్మహీపా!

ఆనాటి సమాజంలో బ్రాహ్మణుల పరిస్థితే కాదు అన్ని కులవృత్తులవారి పరిస్థితి, కొలది మార్పులతో ఒకేలా ఉండేది మూఢత్వంలో, జడత్వంలో, లేమిదనంలో , పొర్లాడుతోందని,  ఎంతో న్యూనతకు.,  కుసంస్కారం అన్న ఎగుడు దిగుడు సంస్కృతీ, అన్న విమర్శకు గురై, ఒక దీనావస్థలో వుంది. భాష ఇంగ్లీషు భాష గొప్పది , వృత్తులే కులాలు అన్న భావనని పెంచి, సమాజం లో సమానత్వం పోకడలు లేవు అన్నవిమర్శని జొప్పించి పోషించారు.

అదొక్కటేకాదు స్వాతంత్ర ఉద్యమం కూడా బ్రిటిష్ వాళ్ళ తెలివి, లౌక్యం, పుణికి పుచ్చుకుని మీరు బ్రిటిషు మేము ఇండియన్స్ మీరు మమ్మల్ని వదిలి పొండి, అని సుతారంగా నడిపించాము. ఎక్కడా పోరాటపు పోకడలు గాని, మన అహాన్ని కానీ బైట పడనివ్వలేదు ఎందుకో ?.

అప్పటికి బ్రిటిష్ వాళ్ళు, మనకి సంస్కృతీ ఎలా ఉండాలో అన్నదాని మీద పాఠాలు నేర్పుతూ ఉండేవారు వాళ్ళ అహంకారం, ఆధిపత్య ధోరణులు కారణంగా. అప్పటి సమాజంలోని అసంపూర్ణ జ్ఞాన జిజ్ఞాసువులను, వాళ్ళు తమవైపు తిప్పుకో గలిగారు. గురజాడ లాంటి వాళ్లు ఆంగ్లేయుల ప్రయత్నానికి దోహదం చేశారు పరోక్షంగా. సనాతన, కుత్రిమ అధునాతన సంస్కారాల ఘర్షణ వాతావరణాన్ని,  కన్యాశుల్కం నాటకంలో గమనించవచ్చు.

మార్క్స్, ఏంగిల్స్ ఒకటి స్పష్టం చేశారు.[2] ''గతంలో ప్రజల భక్తి గౌరవాలకు పాత్రమైన వృత్తులనన్నిటినీ బూర్జువా వర్గం నీచస్థాయికి తీసుకువచ్చింది. వైద్యులనూ, న్యాయవాదులనూ, కవులనూ, శాస్త్రవేత్తలనూ అది తన కింద కూలికి పనిచేసే నౌకర్లుగా మార్చివేసింది.''

సమగ్రాంధ్ర చరిత్ర లో రాసిన పై వివరణలో   బూర్జువావర్గం అంటే ఉన్నత కులాలు, నిమ్న కులాలు అన్న విభజన, అదే  కోలోనియల్ ఆలోచనా పద్ధతి. మీ సమాజం లో ఈ తేడాలున్నాయి, మనుషులంతా ఒకటి కారు వృత్తులని మరుగున పెట్టి కులాలకింద మార్చి,  ఇన్ని కులాలా? వాటికి సమాన ప్రతిపత్తి లేదా అంటూ అందరు సమానం కాదా

అంటూ చిచ్చు పెట్టాయి. కానీ తమదగ్గరకి వచ్చేసరికి మా యూరోపియాన్ తోలు వేరు, మీ బ్రవున్ తోలు వేరు అంటూ కోలోనియల్ జస్టిస్ ని ప్రవేశపెట్టాయి.

ఎమెస్కో వాళ్ళు ప్రచురించిన (1973) మూడవముద్రణ కన్యాశుల్కము పుస్తకం కొన్నా, చదివా! .

ముందు మాటలో కె.వి. శ్రీశ్రీ చేసిన వ్యాఖ్యానాలు లేదా వెలిబుబుచ్చిన దిగువనీయబడిన అభిప్రాయాలు కొన్ని పరిశీలిస్తే సందేహాలు కొందరిలో రాక మానవు.

(కె.వి.)

"వస్తువులోను భాషలోనూ నాటకం పెనుమార్పు తెచ్చింది" అంటే వివరణ ఉంటేకానీ అది అర్థం కాదు. ఆ వస్తువు మీద ముందే కందుకూరివారు "బ్రహ్మ వివాహం" నాటకం వ్రాశారు. కానీ అది అంత ప్రాచుర్యానికి రాలేదు, కారణం భాష సాహిత్యం కావచ్చు, కన్యాశుల్కంలో వాడిన భాష కేవలం ఒక ప్రాంతానికి చెందిన బ్రాహ్మణుల భాష. ఆ భాషలో గురజాడ తదుపరి ఎవరూ వాడలేదు. దాన్ని వ్యావహారికభాషగా కేవీ గారు భావించివుండొచ్చు. వ్యావహారికభాషే అయుంటే చదివిన బ్రాహ్మణేతరులు అంతలా నవ్వుండేవారు కాదు.

అందరు ఆస్వాదించి నవ్వగలిగారు అంటే ఉపయోగించిన భాషలో వెటకారం, అది హాస్యం పుట్టించిన హాస్యం. అది శిష్ట వ్యవహారికమా? భ్రష్ట గ్రాంధికమా? అన్నది కాకుండా ఒక భావం అవసరమా? అనవసరమా? చెప్పడానికి ఉపయోగించిన భాషలో ఒక వ్యక్తిత్వ ప్రదర్శన, మానసిక స్థితి, ప్రస్ఫుటమయ్యాయి. ఉదాహరణ. "తాంబూలాలు ఇచ్చేసాను తన్నుకు చావండి" అన్నప్పుడు, అగ్నిహోత్రావుధాన్ల పురుషత్వ అహంకారం నిరంకుశధోరణి, ఆడవారి పట్ల చిన్న చూపు అన్ని కలగలిపినా ఆ నుడిని ఇప్పటికి ఉపయోగిస్తున్నారు. వెటకరించడానికి మాత్రమే, ఆ మాత్రం గుర్తింపు కెవి చేశారు

"ఆ రోజుల్లో పాత్రీకరణం వల్ల దురాచారాల మాట ఎలా వున్నా హాస్యం వామన అవతారంలా పెరిగి నాటకంలో మిగతా దారులన్నీ మూసేసింది. పుడకలు ఎన్నైనా ఉండచ్చు పానకం పానకమే!" ఇందులో పాత్రలు పుడకలు పాత్రా రహిత మిగతా విషయాలు పానకమా అన్నది సవివరంగా వారు తెలియజేయవలసింది. అలా చెప్పక పోవడం పెడర్థాలకు తావిచ్చింది. కన్యాశుల్కం అనే విషయానికి కాలం చెల్లింది. పాత్రలు సజీవంగా నిలచే వున్నాయి మనస్తత్వపరంగా.

"పురోగమనానికి కొత్తదారులే రాచబాటలు! మనం పురోగమించామా?" నవ్యత వస్తువు లోనా? జీవిత విధానం లోనా? ఆలోచన లోనా? కళారూపంలోనా? – ఎందులో ఉండాలి అన్నప్రశ్న ఎదురైనప్పుడు.,

"సాంప్రదాయం పై తిరుగుబాటే నవ్యత" అని కేవీ గారు అనగా, బుచ్చిబాబు గారు ఇలా అన్నారు: "పురోగమనం రెండు రకాలు ఒకటి పాతదాన్ని ఖండించడం, రెండు కొత్త విలువల్ని ప్రచారం చెయ్యడం. పాశ్చాత్య విద్యావిధానం, దాని ప్రభావం, స్వాతంత్ర్య ఉద్యమం, ఈ రెండు ఆధునిక ఉద్యమాలకి ఊపిరి పోశాయి. సాహిత్యం నిత్య జీవితంలో సామాన్యుల జీవితాలని సరిదిద్దుకోడానికి ఉపయోగపడాలి!" అని బుచ్చిబాబు భావించినట్టు ఉపయోగపడలేదు.

గిరీశం ఆబోరు కాపాడ్డానికి జంఝమ్ పోగు వినియోగంలోకి వచ్చింది. జంధ్యంపోగుని అలా ఉపయోగించుకున్న వాడిది తప్పుగాని, జంధ్యంపోగుది కాదు. ఆ వస్తువు ఆముష్మిక సంబంధమైనది! జంధ్యంధరించినవాడి మీది కోపాన్ని జంధ్యం మీద చూపించడం సర్వ సామాన్యమే. ఇచ్చిన మల్లెపూవుతో ఏదన్నా పాడుపని చేస్తే, తప్పు మల్లెపూవుదవ్వదు. పువ్వును తలలోపెట్టుకోడమో, చూసి ఆనందించడమో, భగవంతుడికి అర్పించుకోడమో చేస్తారు.. ఆత్మానుభవం ఐతే గాని తత్త్వం బోధపడదు.

"డామిట్, కథ అడ్డంగా తిరిగింది!" అన్న సంచలన, ప్రసిద్ధ వాక్యంతో నాటకం ముగుస్తుంది. అది ముక్తసరి వాక్యం. కొన్ని ప్రశ్నలకు దారి తీసింది. కేవలం గిరీశం పథకం విఫలమైందని, ఆ పాత్ర బాధపడటమేమో. లేక గురజాడ అనేక కథలను ఆ నాటకంలో ఒకదానితో మరొకదాన్నిపెనవేశారు గనుక ఆ మాటల ద్వారా తన అభిప్రాయాన్ని తన మానసికపుత్రుడి ద్వారా వెల్లడించారా? అందులో చాలా పాత్రల కథలు అడ్డంగా తిరిగాయి. పాత్రల దృష్టిలో కాకపోయినా, పాఠకుల దృష్టిలో నాటకం సుఖాంతం.

ఇంక ఈ నాటకం లేపిన అలజడి లేదు ఆందోళన లేదు తిరుగుబాటు అసలే లేదు

"అలజడి మా జీవితం

ఆందోళన మా వూపిరి

తిరుగుబాటు మా వేదాంతం!" (శ్రీశ్రీ)

ఈ ఎండమావి. తత్త్వంలో ఆరాధింపబడేది వేరు.

"వడ్డించిన విస్తరి మీ జీవితం..." పాత జీవితం అంత బాగున్నప్పుడు కొత్త విలువలు ఏ కొత్తవారికి ఎవరికి? ముఖ్యంగా బ్రాహ్మణులది వడ్డించిన విస్తరా? కన్యాశుల్కంలో అదెక్కడా కనరాదే! అసలు ఎవరి విస్తరి గురించి, ఈయన చెబుతున్నాడు. ఏదో భేదాన్ని చూపి జనసముదాయాన్ని విడగొడదాము అన్న తాపత్రయం ఉన్నట్టుంది. అది నవ్య దృష్టా?




రామప్పపంతులు, అగ్ని హోత్రావధాన్లు, గిరీశం వగైరాలవి ఎవరివి వడ్డించిన విస్తరి వారిది. వాళ్ళను కట్టిపడేసే తత్త్వం ఏమిటి? కేవలం అవకాశవాదం. ఈ అవకాశవాదం ఎలా వచ్చింది ఖచ్చితంగా వలసవాద (కోలోనియల్ )ప్రమాణాలనుండి, దాన్ని ఎవ్వరు కాదనలేం, అది గుర్తించకపోవడం ఆ మార్గంలో విమర్శ జరగక పోడం, కొంచెం ఆలోచించ వలసిన విషయం. మార్క్స్ తత్త్వం అవకాశవాదాన్ని రూపు మాపలేదు. కవిత్వంగా, రెటోరికాల్ గా ఆ వాక్యాలు ఆహా అనిపిస్తాయి; వాటి ఇతర ఉపయోగం సున్నా. ఆందోళన మా ఊపిరి అంటే, ఎవరి ఊపిరట? వామపక్ష కవులది. కవిత్వాలనుంచి ఆందోళనను తీసేస్తే వాళ్ళ రచనలు శవా సదృశమవుతాయి.? తిరుగుబాటు మా వేదాంతం ఎవరి పైన ఆ తిరుగుబాటు? కనీసం సినిమా నిర్మాతల మీద కూడా తిరుగుబాటు చెయ్యలేరు కవులు!

నీతికి, జీవితాన్ని సమగ్రంగా సుఖించలేకపోడానికి, ఏదో సంబంధం వుంది. చెడు మీద దానికేదో అన్యాయం జరిగినట్టు సానుభూతి తొంగి చూస్తోంది. విశృంఖల వాంఛ, దుర్నీతి ఆమోదయోగ్యం కావాలి. అందుకే గిరీశం మధురవాణి సృష్టించ బడ్డారా, ఆ ఆశయం నెరవేరిందా? నెరవేర లేదు.

ఇందులోని ఆయా అభిప్రాయాలను ప్రచారంద్వారా అందరి మీదా రుద్దే పాకులాట! లేదా ఆరాటం! నిడివి, ఇతర సాంకేతిక కారణాలు నాటక ప్రదర్శనకు ప్రతికూలమయ్యాయి.

గ్రాంధిక భాష కృత్రిమ భాషగా పేర్కొనబడింది, ఆధునికత ప్రేమికులు. ప్రకృతి, వర్ణణ నాయకీనాయకుల తళుకుబెళుకుల వర్ణనలు మెలుకువలు బెళుకులు చర్విత చర్వణం గా భావించారు ఆధునికులమని తమను తాము భావించుకునేవారు.

గురజాడ కన్యాశుల్కాన్ని, అందులో భాషని ఆ పాత్రలని, అవి మాట్లాడే భాష అలా మాట్లాడని జనాలకు వినడానికి హాస్యంగా మారి రంజింపలాచేశాయి. కానీ దాని వల్ల నాటకం వస్తువయినా కన్యాశుల్కం వలన కలిగి అనర్థాలు అన్న లక్ష్యాన్ని కబళించాయి. నాటకంలో కొన్నిచోట్ల రచయితకు ఆంగ్లంపై గల మోజు వ్యక్తమయింది. మరో చెంప ఇంగ్లీషు

చదువుల పై జనానికిగల మక్కువనూ ఎద్దేవా చేసింది నాటకం. ఈ పరస్పర విరుద్ధ వైఖరి గురించీ విమర్శకులు లేక సమీక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. అపహాస్యం చేస్తే మనదికాని భాష మనదవదు. అది మనది అవ్వాలన్న తాపత్రయం గోచరిస్తూనేవుంది నాటకంలో. నాటకంలో. క్రింద ఇచ్చిన వాక్యాలు అపహాస్యమేకదా?

పుల్లు మూను లైటటా

జాస్మిన్ వైటటా

మూనుకన్నా మల్లి కన్నా

నీదు మోము బ్రైటటా .... ఎవరిది మధురవాణీదా?

కుప్పుస్వామి అయ్యర్ మేడ్ డిఫ్ఫికల్ట్

వెంకమ్మ—మా అబ్బాయీ మీరు ఒక్క పర్యాయం యింగిలీషు మాట్లాడండి బాబూ.

గిరీ— అలాగే నమ్మా.

My dear Venkatesam—
Twinkle! Twinkle! little star,
How I wonder what you are!

వెంక శే—There is a white man in the tent.

గిరీ—The boy stood on the burning deck
Whence all but he had fled-

వెంక శే—Upon the same base and on the same side of it the sides of a trepezium are equal to one another.

గిరీ—Of man's first disobedience and the fruit of that mango tree, sing, Venkatesa, my very good boy.

వెంక శే—Nouns ending in *f* or *fe* change their *f* or *fe* into *ves*.

అగ్ని—యీ ఆడుతూన్న మాటలికి అర్థం యేవిఁటండి ?

మా ఆధునిక విమర్శకులు చెప్తారు!

పై సంఘటనలు ఇంగ్లీషుని దాని ఉనికిని అపహాస్యం మాత్రమే చేస్తాయి. ఆ భాషమీద మోజు మన  ఆలోచనా సరళిలో అణువణువునా వ్యక్తమై మనల్ని మరింత కోలోనియల్ బానిసలుగా చేస్తుంది.  మనం తెలుగులో కూర్చుకున్న భాషని ఆలోచనని ఇంగ్లీషులోకి తర్జుమా చేసుకుంటాం, అందులో ఒక వెరపు కనిపిస్తుంది. అది ఇంగ్లీషు గొప్ప అనుకునే అందరికి పాకుడులా పట్టేవుంటుంది

"నువ్వు చెప్పిందల్లా వింటుంటే నిన్ను సురేంద్రనాథ్ బెనర్జీ అంత గొప్పవాడ్ని చేస్తానోయ్" అంటాడు గిరీశం. ఆ మాటలు ఒక పాత్రవేగాని, గురజాడవి కాదు అని అనుకోడం కష్టతరం. అంటే తెలుగు వాడెవడూ పనికి రాడన్నమాట ఔన్నత్యానికి. బెంగాలీ నవలలు బెంగాలీ సంస్కరణలు వలసవాద (కోలోనియల్) ఆలోచనలు రాజ్యమేలుతున్న రోజులవి. నాటకం కారణంగా పతనావస్థ నుంచీ తెలుగుదనం కోలుకున్న రుజువులు లేవు.

ఇంకా... శ్రీపాద




"శ్రీశ్రీ పద్యాల్లో వెల్లివిరిసే రసానందం గద్యంలో తీసుకు రావడం కష్టం . నాకు నచ్చే గురజాడ జాడల్లో ఆయనని బుద్ధిగా ఉండమని "  శ్రీపాద

"గురజాడవారి కన్యాశుల్కము కన్యాశుల్కాలు బాగాతగ్గాక వచ్చింది.  పిల్లనమ్ముకున్నారని అప్పుడదొక తిట్టు. ఈ అమ్ముకోడం ఇద్దరు జోడై చిన్నపిల్లలైతే అభ్యంతరం లేదు. కానీ ఆడపిల్ల చిన్నది పెళ్ళికొడుకు 40 ఏళ్ళు పైబడినవాడు అయితే ఆ తిట్టు పనిచేస్తుంది? అమ్మకం అన్నది పరిస్తితిబట్టి ఉంటుంది. అంతే  కాదు. దరిద్రులు కావడం తో పాటు ఈ తప్పు కూడా చేశారా? అనే దెప్పిపొడుపు ఉండేది. (దీన్ని అభ్యుదయులు ఎత్తి చూపి  చంకలు కొట్టుకున్నారు; వాళ్లకి కన్యాశుల్కము నాటకం ఆలంబన అయింది ) ఈ దురాచారం తగ్గిపోయింది." (1955 శ్రీపాద) కన్యాశుల్కం లేక వరకట్నం దురాచారాలుగా ఎలా మారాయి?

విశ్వాసం, నిష్ఠ, సంవేదన, సమర్పణ ప్రాతిపదికగా ఒక వివాహవ్యవస్థ నిర్మిచబడింది. దాన్ని మన సంస్కారం, సంస్కృతి ఎన్నోయేళ్లు అనుసరించాయి. నాగవల్లి నాడు కట్నాలు, చదివింపులు జరిగేవి. పెనుభారంగా కాకుండా. పరస్పరత ఉంది. ఇదో పరస్పరసహకార వ్యవస్థ (శ్రీపాద). ఇచ్చానమ్మా వాయినం, పుచ్చుకున్నానమ్మా వాయినం! ఇంగ్లిష్ చదువులు వచ్చాక వాటిమీద ఆడపిల్లల తండ్రులు మోజు పెంచుకోడం .జరిగింది. దానితో కట్నం ఆశ మగపిల్లాడిలో కలగడం పరిణామక్రమంగా జరిగింది.

బుచ్చ—నువుకూడా లోకం మరమ్మత్తు చేస్తావుట్రా?
వెంకశే—ఓ!

బుచ్చ—ఐతే వెధవముండనికూడా పెళ్ళాడతావురా?
వెంకశే—నాన్న తన్నకుండావుంటే తప్పకుండా పెళ్ళాడతాను; గాని బోడిగుండు చేస్తేమాత్రం నాకక్కర్లేదు.

"పశువులకు మనుషులకి తేడా యోగ్యతా క్రమ ప్రవర్తన" (శ్రీ పాద )

"సాంప్రదాయమంటే క్రమ ప్రవర్తనమే." శ్రీపాద. వారి అనుభవాలు జ్ఞాపకాలలో ఏదేనా కుటుంబాన్ని ప్రస్తావించినప్పుడు లోటులేని కుటుంబం అని చెప్పారు. ఈ లోటు అన్న పదాన్ని కనుగొన్నది వలసవాద (కోలోనియల్) మనస్తత్వం. "సంధి విద్యల ప్రాపకం" (శ్రీ పాద). లోటు అంటే డబ్బుకు మాత్రమే లోటు కాదు పరస్పర సహకారాలకి కూడా లోటు ఏర్పడింది. చాలా సాంఘికపరమైన అవగాహనాలకి కూడా లోటే...?

ఈ విషయం ( ప్రాపకం) ఎలాంటిదో శ్రీశ్రీ రాసిన ముందు మాటలో తెలుస్తుంది.

"తిరుపతి వేంకటకవులు, పోతన, వగైరాలు తెలుగువాళ్ళ కర్థమైనంతగా, తెలుగువాళ్ళని ఉత్తేజపరచినంతగా వెలుపలి ప్రపంచానికి కలిసి వస్తారనుకోను" అన్నారు శ్రీశ్రీ. అసలు ఎందుకు కలిసిరావాలి? వీళ్లంత తెలుగు నైసర్గిక కవులు మరొకరు లేరు; అది మరో విషయం.

ఇంతింతై వటుడింతై ..మరియు తానింతయై నభోవీధి పై
నంతై తోయదమండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రునికంతయై ధ్రువుని పై నంతయై మహార్వాటిపై
నంతై సత్య పదోన్నతుండగుచు బ్రాహ్మం ఢాం తర సంవర్ధియై

ఈ పద్యంలో విశ్వజనీనతుంది. అర్ధం చేసుకుంటే

"లోకాలు

భవభూతి శ్లోకాలు

పరమేష్ఠి జూకాలు ..నా మహోద్రేకాలు "

"నందికేశుడు

రంకె వేస్తూ

గంగ డోలును కదిపి గెంతేడు

ఆదిసూకర వేద వేద్యుడు

ఘుర్ఘురిస్తూ కోర చాచాడు"

"క్రుద్ధ వృకోదరు గదా ఘాతమున "

ఈ పోలికలు ఈ భాష వెలుపలి ప్రపంచానికి అర్ధం అయిపోతుందా? శ్రీశ్రీ ఉపమానాలు అన్ని భారతీయత, భారతీయ పురాణ ఆవేశాలే! ప్రేరణలే! నా ఉపమానాలు నా భావాలు అందరికి అర్ధం అవుతాయి అనుకుంటాడు. మరి పాత కవులవి వృధా అనుకోడంలోనే వలసవాద (కోలోనియల్) బానిస తత్త్వం వుంది అలుపులేని అన్వేషణ గతానుగతికత్వాన్ని వదలలేదు.

నాటకం ఏ సామాజిక పరివర్తన తెచ్చి ఉండకపోవచ్చు; ప్రదర్శనగా, పుస్తకంగా సఫలమైంది. జనాలను ఉర్రూతలూగిస్తూనే ఉంది. అంత గొప్ప విజయం సాధించిన రచన తెలుగులో మరొకటి లేదు.

ఇది సెల్లింగ్ గర్ల్స్ కాదు. కన్యాశుల్కము. అమ్మేస్తే ఆ పిల్లతో పుట్టింటి అన్ని రకాల సంబంధాలూ తెగిపోవాలి, బాంధవ్యాలు తొలగిపోవాలి. అమ్మేయడం అనడంలో వలసవాదుల(కోలోనియల్) ఆలోచనా ముద్ర ఉంది..

చిన్నపిల్లలకి కట్నంగా ఇచ్చి, ఒకరింటి లక్ష్మిని మరొకరింటికి శాశ్వతంగా తెచ్చుకోవాలి అందుకు ఇది పరిహారం. ఆ పిల్ల ఈడు పిల్లాడితో పెళ్లి చేస్తే ఏ లోపము లేదు. ఇరువురి వయసు ఎక్కువ తేడా ఉంటె లోపమున్నట్టు లెక్క.

యే ముసిలివాడో పెళ్ళికి కన్యాశుల్కం ఇచ్చి పిల్లని తెచ్చుకుంటే, కన్యాశుల్కం వ్యవస్థని కలుషితం చేసిన డబ్బున్న ముసలాళ్ళు గురించి వాళ్ళ ఆయుష్షు మూడి వెనగ్గా విడిచి వెళుతున్న విధవలు సమాజానికి భారంగా తయారవడం గురించి నాటకంలోనే ఒకచోట,

గిరీ—సెల్లింగ్గర్ల్స్! డామిట్!

అగ్ని—ప్రతీ గాడిదె కొడుకూ అమ్మా వమ్మా వంచూంఛాడు. కూరగా యల్లోయ్ అమ్మడానికి? ఆ రూపాయలు పుచ్చుకోకపోతే మొగుడు చచ్చాడుగదా? దాని గతి యావైఁయ్యుండును?

కర—చచ్చాడంటే వాడిదా తప్పు, మంచం మీంచి దించెయడానికి సిద్ధంగా వున్న వాడిక్కట్టావ్?

Impartial despotism (పక్షపాతరహిత నిరంకుశత్వం) (యధేచ్ఛాధికారము) అందులో ఒక నిరాశ వున్నది అనిపిస్తుంది.

గిరీశం, మెకాలేలతో ప్లస్ అంటే ఇంకా వున్నారు. భారతీయ తెలివితేటల అపభ్రంశపు నమూనాలు, గొప్ప సక్సెస్! అదే ...అందుకే హాస్యం పండిస్తూ హాస్యాస్పదం అయింది




ఇంకావుంది